

# ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

2

కలెక్టర్ విజయేందిర బోయి


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి

శనివారం | 13 | సెప్టెంబర్ | 2025 | పేజీలు: 08

క్రిస్టియన్ మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. కాంగ్రెస్ పార్టీ వెంట నడుస్తారని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ వైఎంసీఏ లో వైఎంసీఏ ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ మల్టీపర్పస్ ప్రోగ్రామ్ సెంటర్, శంఖుస్థాపన నూతన ఆడి టోరియంలకు షెడ్యూల్ కాస్ట్ డెవలప్ మెంట్, ట్రైబల్ ,మైనార్టీ వెల్ఫేర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిష్టియన్ మైనార్టీలకు అందాల్సిన నిధులు, సంక్షేమ పథకాలు ఆ వర్గాలకు అందాల్సిన పదవుల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.



# క్రైస్తవులకు కాంగ్రెస్ అండ

## ఐక్య మత్యంతో వైఎంసీఏ ప్రగతి



### వైయంసిఎలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### వైయంసిఎ పనితీరుపై ప్రశంసల జల్లు

### మంత్రులు వివేక్ వెంకట స్వామి, లక్ష్మణ్ కుమార్

**సికింద్రాబాద్, అక్షిత ప్రతినిధి :** క్రిస్టియన్ మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. కాంగ్రెస్ పార్టీ వెంట నడుస్తారని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ వైఎంసీఏ లో వైఎంసీఏ ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ మల్టీపర్పస్ ప్రోగ్రామ్ సెంటర్, శంఖుస్థాపన నూతన ఆడి టోరియంలకు షెడ్యూల్ కాస్ట్ డెవలప్ మెంట్, ట్రైబల్ ,మైనార్టీ వెల్ఫేర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిష్టియన్ మైనార్టీలకు అందాల్సిన నిధులు, సంక్షేమ పథకాలు ఆ వర్గాలకు అందాల్సిన ..మిగతా 2లో





# యూరియా కోసం రైతు తిప్పలు

8

### బారులు తీరిన చెప్పులు..!

### యూరియా కోసం తప్పని వెతలు

### ఆందోళనలో రైతులు

### వలిగొండ పీఏసీఎస్ వద్ద మహిళల లైన్



# పనులు నాణ్యతతో చేపట్టాలి





### మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### పారదర్శకంగా ప్లాట్ల కేటాయింపు

### దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ, అక్షిత ప్రతినిధి :** శివన్న గూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం పునరావాస కాలనీలో పనులు నాణ్యతతో చేపట్టాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ చెప్పారు. అంతేకాక నిర్దేశించిన సమయంలోగా పనులు పూర్తి చేయాలన్నారు. శుక్రవారం అయన ..మిగతా 2లో





# ఉపాధ్యాయులతోనే విద్యార్థుల భవిత

### బడ్జెట్ పాఠశాలల పాత్ర అత్యంత కీలకం

### ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించడం అదృష్టం

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ ఎల్ పి కేపీ. వివేకానంద

**మేడ్చల్, అక్షిత బ్యూరో :** బడ్జెట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారిని సత్కరించే అవకాశం తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు, టిఆర్ఎస్ ఎల్ పి విప్ కేపీ వివేకానంద అన్నారు. తెలంగాణ గుర్తింపు పొందిన అఫర్డబుల్ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యా ల సంఘం (ట్రాపసా ) ఆధ్వర్యంలో ..మిగతా 2లో

అక్షిత
శనివారం | 13 | సెప్టెంబర్ | 2025

## ఉపాధ్యాయులతోనే విద్యార్థుల భవిత

**మొదటి పేజీ తరువాయి...**

సూరారంలోని విఐపి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 60 ప్రైవేటు పాఠశాలలకు చెందిన 120 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలు అత్యధికంగా నివసించే కుత్బుల్లాపూర్ లో బడ్జెట్ పాఠశాలల పాత్ర అత్యంత కీలకంగా ఉందన్నారు. ఇలాంటి పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వారు ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. బడ్జెట్ పాఠశాలల వల్ల సామాన్యులకు కూడా అత్యున్నత విద్య అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బడ్జెట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సత్కరించాలనే ఆలోచన గొప్ప విషయం అన్నారు. ఉపాధ్యాయులు మరింత అంకుర దీక్షతో పనిచేసేందుకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం నిర్వహించిన ట్రాపసా సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రముఖ సైకాలజిస్ట్ సుధీర్ సంద్ర ఉపాధ్యాయుని గొప్పతనంపై సుదీర్ఘంగా ప్రసంగించారు.

కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, దుండిగల్ ఎం ఈ ఓ కిషన్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు, ట్రాపసా చైర్మన్ కోలా వెంకటేష్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, ప్రధాన కార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, కార్యనిర్వహక కార్యదర్శి మధు, సీనియర్ కరస్పాండెంట్లు నరసింహులు గౌడ్, భూపాల్ రెడ్డి, దుర్గారావు, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సి ఎచ్ నర్సింహాలు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పనులు నాణ్యతతో చేపట్టాలి



**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి చింతపల్లిలో ఏర్పాటు చేస్తున్న నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో 11 కోట్ల 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సైడ్ డ్రైన్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీని ఎన్నో ప్రయాసలకోర్చి ఏర్పాటు చేస్తున్నామని, కాలనీలో అన్ని సౌకర్యాలను సకాలంలో కల్పించాలని, ముఖ్యంగా ట్రాన్స్కో అధికారులతో ఇదివరకే 69 లక్షల రూపాయలు డిపాజిట్ చేసినందున పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. అలాగే మిషన్ భగీరథ పనులకు సంబంధించి అంచనాలను త్వరగా పూర్తిచేసి పనులను ప్రారంభించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్య పరిష్కారం కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు .ఈ కాలనీలో నిర్వాసితులకు మెరుగైన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వీధి దీపాల ఏర్పాటుతోపాటు , సంబంధిత గ్రామపంచాయతీ ద్వారా బిల్లుల చెల్లింపు పై దృష్టి సారించాలని ,సివిల్ పనులు అన్నింటిని నాణ్యతతో నిర్మించాలని, సరైన సమయంలో పనులు పూర్తిచేసి అప్పగించాలన్నారు. సుమారు 257 మంది నిర్వాసితులకు ఈ కాలనీలో ఇప్పటివరకు ఫ్లాట్లు కేటాయించడం జరిగిందని, తక్కిన 37 మందికి కూడా త్వరలోనే ప్లాట్లు కేటాయిస్తామని, ఇవన్నీ పూర్తి పారదర్శకతతో, లక్కీ డ్రా ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. కాగా శివన్నగూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద ముంపు గ్రామాలలో నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం, వెంకపల్లి, వెంకపల్లి తండాలు ఉన్నాయి. సుమారు 289 మంది నిర్వాసితులకు ఫ్లాట్లతో పాటు, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి ఇవ్వాల్సి ఉంది. ఇందులో భాగంగా చింతపల్లి వద్ద 154 సర్వే నెంబర్ లో సుమారు 28.22 ఎకరాల్లో పునరావా సకాలనీని నిర్మించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా ముందుగా 257 మందికి మొదటి విడతన ప్లాట్లు కేటాయించగా, మరో 37 మందికిప్లాట్లు కేటాయించాల్సి ఉంది. పునరావాస పనులలో భాగంగా విద్యుత్తు ,తాగునీరు, ట్యాంకుల నిర్మాణం, హెల్త్ సెంటర్లు, కమ్యూనిటీ సెంటర్లు, బోర్ వేల్స్ ఏర్పాటు, ఇరిగేషన్ శాఖ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సైడ్ డ్రైన్ల నిర్మాణం, అంతర్గత రహదారులు, అంగన్వాడి కేంద్రం,చౌక ధర దుకాణాల షాపులు, సిసి రోడ్ల నిర్మాణం వంటివి చేపట్టనున్నారు. మొదటి విడత అంతర్గత రహదారులు, సైడ్ డ్రైన్లు,సిసి రోడ్ల నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే, కలెక్టర్లు శంకుస్థాపన చేయడం జరిగింది. ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు హరిజనాపురం లో మిషన్ భగీరథ తాగునీటి ఓహెచ్ఎస్ఆర్ పనులకు శంకుస్థాపన చేశారు.జిల్లా కలెక్టర్ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో ముఖాముఖి మాట్లాడి వారికి అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను కనుక్కున్నారు. ఈ సందర్భంగా వారికి చాక్లెట్లను పంపిణీ చేశారు. ఆ తర్వాత స్థానిక శాసనసభ్యులు బాలు నాయక్ తో కలిసి దేవరకొండ నియోజకవర్గం లో చేపట్టనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థలంపై చర్చించడమే కాకుండా, దేవరకొండలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు.

# క్రైస్తవులకు కాంగ్రెస్ అండ

**మొదటి పేజీ తరువాయి...**





పదవుల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అలాగే బడ్జెట్ లో నిధుల కేటాయింపులో కూడా సముచిత స్థానం కల్పించనున్నామని ఆయన తెలిపారు. వైఎంసీఏతో తనకు చిన్ననాటి నుంచి అనుబంధం ఉందని చిన్నప్పుడు నారాయణగూడ గ్రౌండ్లో క్రికెట్ టేబుల్ టెన్నిస్ అడేవాడినని అన్నారు. విద్యార్థి దశలో సింగపూర్ పర్యటనకు వెళ్లినపుడు అక్కడ వైఎంసీఏలో బస చేశామని గుర్తు చేశారు. అందరూ ఐక్య మత్యంతో ఉండి వైఎంసీఏను మరింత అభివృద్ధిలోకి తీసుకుని రావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తుందని, గత ప్రభుత్వం క్రైస్తవ మైనార్టీ వర్గాల సమస్యలను పట్టించు కోలేదని ఇటీవల జరిగిన సమీక్షలో తెలిసిందన్నారు. కానీ తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత క్రైస్తవ మైనార్టీలకు సంబంధించిన స్మశాన వాటికలు, వారికి కేటాయించిన భూముల విషయంలో అమలు కాకుండా పెండింగ్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కలెక్టరు ఆదేశించినట్లు చెప్పారు. ఈ స్థలాలు కబ్జాకాకుండా కాపాడేలా పెన్సింగ్ తో పాటు సౌకర్యాలను కల్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. వైఎంసీఏ ప్రపంచంలోనే సేవలు అందిస్తున్న అత్యుత్తమైన సంస్థ అని దీన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న అధ్యక్షులు ఈ. జయకర్ డేనియల్‌ను అభినందించారు. ఈ సందర్భంగా వైఎంసీఏ ఆశ్రయు చైర్మన్ గా వ్యవహరించి సేవలు అందించిన మాజీ మంత్రి డాక్టర్ గీతారెడ్డిని ఆవార్డు జ్ఞాపికతో మంత్రులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, క్రిష్టియన్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ దీపక్ జాన్, వైఎంసీఏ అధ్యక్షులు ఈ. జయకర్ డేనియల్, తెలంగాణ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు, మంత్రి అడ్లూరి సతీమణి అడ్లూరి శాంతికుమార్, కార్పొరేటర్ కొంతం దీపిక, సుప్రీం కోర్టు న్యాయవాది జోయ్స్, బిషప్ సింగం, ప్రధాన కార్యదర్శి కె. లేనార్డ్ మిర్న్ వై యంసిఎఎస్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ , మాజీ అధ్యక్షులు, క్రైస్తవ పెద్దలు, పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు అధ్యక్షుడు ఈ. జయకర్ డేనియల్ అధ్యక్షుడు బాధ్యతలు చేపట్టిన తరువాత జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రత్యేకంగా చూసి అభినందించారు. అయిన రాకతో మరొక నూతన ఒరవడితో పాటుగా వైయంసిఏ దిశ దిశ మార్చిన అడ్మిమినిస్ట్రేటర్ అన్నారు.

# ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

**కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.శుక్రవారం హన్వాడ మండలం

వేపూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేసుకున్న పావని తో కలెక్టర్ మాట్లాడారు.ఎన్ని చదరపు అడుగులలో నిర్మాణం చేసుకున్నారు? “540 చదరపు అడుగులలో మేడం అని పావని కలెక్టర్‌కు తెలిపారు.” దశలవారీగా నిర్మాణం ననుసరించి అకౌంట్లో డబ్బులు జమ అయినవా? “ఇప్పటివరకు రెండు విడతల్లో డబ్బులు వచ్చాయి మేడం” అని పావని తెలిపింది పావని ఇంటిలోకి వెళ్ళి గోడలు, స్లాబ్ వరకు పూర్తయినఇంటి నిర్మాణం పరిశీలించారు. నిర్మాణం తీరు పరిశీలించిన కలెక్టర్ ఇల్లు చాలా అందంగా నిర్మాణం చేసుకున్నారు అని కలెక్టర్ అన్నారు.పావని కుటుంబ సభ్యులు,పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారురాలు పావని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంకు ముందు గుడిసెలో నివసించినట్లు, ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా గ్రామానికి మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయని,? గ్రామంలో ఇండ్లు మంజూరు అయినవి, ఇంటి నిర్మాణం గ్రౌండి%శీ%గ్ అయినవి, కానివి తదితర వివరాలను పంచాయతీ కార్యదర్శి,గృహ నిర్మాణ శాఖ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఇప్పటి వరకు గ్రౌండింగ్ చేయని ఇండ్లను త్వరగా నిర్మాణం ప్రారంభించేలా చూడాలని ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, పంచాయతీ సెక్రెటరీ ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఆయుష్ ఆరోగ్య మందిరంను కలెక్టర్ తనిఖీ చేశారు ఆయుష్ ఆరోగ్యం మందిరం సిబ్బంది సంఖ్య? రోజు ఓ పి. ఎంత మంది తదితర వివరాలు తెలుసుకున్నారు.ఆయుష్ ఆరోగ్య కేంద్రం మందిరం చుట్టూ చెత్తచెదారం గమనించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు .గ్రామం మొత్తం క్లీన్ గా లేదని, చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్యం లేకుంటే డెంగ్యూ, చికెన్ గున్యా, జ్వరాలు వ్యాపిస్తాయని పంచాయతీ సెక్రెటరీ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెటర్నరీ సబ్ సెంటర్ లో లైవ్ స్టాక్ అసిస్టెంట్ విధులకు సరిగా రావడం లేదు మాకు చాలా ఇబ్బందిగా ఉంది అని గ్రామస్థులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు వెటర్నరీ సబ్ సెంటర్ కు వెళ్ళిన కలెక్టర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్ నరేష్ విధులకు హాజరు కాక గైర్హాజర్ అయ్యారని తెలుసుకున్నారు.జిల్లా వెటర్నరీ అధికారితో కలెక్టర్ ఫోన్ లో మాట్లాడి ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయిన లైవ్ స్టాక్ అసిస్టెంట్ నరేష్ కు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని వెటర్నరీ అధికారిని ఆదేశించారు.వెటర్నరీ సబ్ సెంటర్ ముందు వేసిన మట్టిని లెవెలింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన

# కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శుక్రవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చిన

ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా హైకోర్టు ఉత్తర్వుల ననుసరించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పార్లమెంట్ ఎన్నికలలో వినియోగించిన ఈవీఎంలను భద్రపర్చిన గోదాం ను కూడా పరిశీలించి, జిల్లా వేర్ హౌజ్ కు తరలించారు. ఈ తనిఖీలో ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, రమాదేవి, తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బడులు,వసతి గృహాలకు నూతన భవనాలు నిర్మించాలి..



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లాలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ స్కూళ్ళు,హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి లాదెళ్ల శరత్ డిమాండ్ చేశారు. శుక్రవారం వరంగల్ డిఆర్ఓ విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రభుత్వ స్కూలు, హాస్టల్లో కాలేజీల భవనాలు కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యాస ంస్థలకు నూతన భవనాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. సొంత భవనాలు లేక శిథిలావస్థలో ఉన్నటువంటి పలు విద్యాసంస్థల్లో చదువుతున్నాను వారు బిక్కుబిక్కుమంటూ చదువులు కొనసాగిస్తున్నారని తెలిపారు.. జిల్లాలోని స్టూడెంట్ మేనేజ్డ్ హాస్టల్లో గురుకులాలకు సొంత భవనాలు లేవని నూతన భవనాలను నిర్మించాలని ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారధి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్‌కు ఎన్నికలు

**ఎన్నికల అధికారులను ప్రకటించిన టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్,**

**కార్యదర్శి ముజీబ్**

**ఎన్నికల అధికారిగా టీఎన్జీవోస్ హైదరాబాద్**

**సిటీ అధ్యక్షులు కె.శ్రీకాంత్**

**అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా మెట్టు నాగిరెడ్డి**



**నాంపల్లి/ హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** ఈ నెల 13 న శనివారం హైదరాబాద్ కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రావ్ బిజెఆర్ భవన్ లో తెలంగాణ ఎస్సీ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ కు ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధులు ఉప్పు సత్యనారాయణ తదితరులు నాంపల్లిలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనిట్ అధ్యక్షులు మారం జగదీశ్వర్ ను కలిసి ఎన్నికల అధికారులను నియమించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మారం జగదీశ్వర్ తక్షణమే సానుకూలంగా స్పందించి ఎన్నికల అధికారులను నియమించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా టీఎన్జీవో హైదరాబాద్ సిటీ శాఖ అధ్యక్షులు కె శ్రీకాంత్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా మెట్టు నాగిరెడ్డి, చిలుక నరసింహారెడ్డిలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్, రాష్ట్ర కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో స్పెషల్ టీచర్లను నియమించాలి

**ఎన్ పిఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్**



**వలిగొండ/ అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తున్న ప్రయివేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో స్పెషల్ టీచర్ లను నియమించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పిఆర్ డి వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రయివేట్, ఎయిడెడ్ పాఠశాలాలలో లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.కోవిడ్ అనంతరం పిల్లల మానసిక స్థితిలో అనేక మార్పులు వస్తున్నవి. అటిజం, మేధోపరమైన వైకల్యం, సెరిబ్రాల్ పాల్సి, వినికిడి లోపం, అభ్యాస వైకల్యాలు, ప్రవర్తన మరియు భావోద్వేగ వైకల్యం,ఇంద్రియ లోపాలు వంటి అనేక రకాల వైకల్యాలతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారు.2016 ఆర్.పి.డబ్ల్యూ.డి చట్టంలోని సెక్షన్ 16 ప్రకారం ప్రభుత్వ అనుమతి పొందిన విద్యాసంస్థల్లో వైకల్యం కలిగిన విద్యార్థులకు విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలి. వైకల్యం కలిగిన విద్యార్థుల పట్ల ఎలాంటి వివక్షత చూపకుండా సకలాంగులైన విద్యార్థులతో సమాన ప్రాధాన్యత ఇవ్వాలి. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని ప్రభుత్వ అనుమతి పొందిన ప్రతి ప్రయివేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో స్పెషల్ టీచర్స్ లను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని, వైకల్యం కలిగిన విద్యార్థులు వినియోగించుకునే విదంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు, తరగతి గదులలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి అధ్యక్షులు ఎర్ర బజార్, ఎన్ పిఆర్ డి వలిగొండ మండల అధ్యక్షురాలు బర్ల పార్వతి, వలిగొండ టౌను చర్చి కాలనీ కార్యదర్శి ఎదురుగట్ల రవి, ఎదురుగట్ల అంజమ్మ, పి మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శేరిగూడ పిఎసిఎస్ చైర్మన్ పాండు రంగారెడ్డి జన్మదిన వేడుకలు







**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :** ఇబ్రహీం పట్నం మున్సిపాలిటీ శేరి గూడ గ్రామానికి చెందిన శేరిగూడ పిఎసిఎస్ చైర్మన్ ఏదుల్ల పాండురంగారెడ్డి జన్మదిన వేడుకలు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు అంగరంగ వైభవంగా, ఆనందోత్సవాల నడుమ జరిగాయి. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాండుం ంగా రెడ్డికి, ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కి శాలువా తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈసి శేఖర్ మామ, ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పిటిసి భూపతి గళ్ళ మైపాల్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు మస్కు నరసింహ,మాజీ వైస్ ఎంపీపీ కొడవకంటి శ్రీనివాస్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు ముత్యాల వెంకటరెడ్డి,రాజిరెడ్డి, ముచ్చర్ల సంపత్,మాజీ ఎంపిటిసిలుఅరవింద్ నాయక్,లక్ష్మీపతి గౌడ్,నంది వనపర్తి వెంకట్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# హెూంగార్డుకి ఆర్థిక సహాయం అందచేత



**వరంగల్,అక్షిత బ్యూరో:** హన్మకొండ ట్రాఫిక్ విభాగంలో హెూమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ సతీమణి ఇటీవల అనారోగ్యానికి గురైన స్థానిక హాస్పటల్ నందు చికిత్స కొద్ది రోజుల క్రితం మరణించడంతో పాటు వైద్య ఖర్చు అధికమవడంతో హెూంగార్డ్ శ్రీనివాస్ ఆర్థికంగా భారం కావడంతో తన వంతు సహకారం అందించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీత రెడ్డి పిలుపునందుకొని ట్రాఫిక్ సిబ్బంది తన వంతు సహకారంగా జమచేసిన 72వేల రూపాయలకు ఫిక్స్ డిపాజిట్ పత్రాలను ట్రాఫిక్ ఏసీపీ సత్య నారాయణ చేతుల మీదుగా శ్రీనివాస్ పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద హెూమ్ గార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం అదించిన ట్రాఫిక్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ ఇన్స్పెక్టర్ సీతారెడ్డి,ఎస్. ఐలు కొమురెల్లి, ఫసిద్దీన్, విజయ్ కుమార్ తో ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ దినోత్సవం

**భరతెంద్ హరిచంద్రకు నివాళులు అర్పించిన**

**సి.కే.ఎం కాలేజ అధ్యాపకులు, విద్యార్థులు**



**వరంగల్, అక్షిత బ్యూరో:** దేశాయిపేటలోని సికేఎం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం హిందీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఏసీ సెమినార్ హాల్లో ఆధునిక హిందీ భాషకు బాధ్యుడైన భరతేంద్ హరిచంద్ర చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి మాట్లాడుతూ భారతదేశ భిన్న సంస్కృతులకు , బిన్న భాషలకు నిలయమని తెలిపారు. దేశంలో వివిధ రకాల భాషలు ఉన్నప్పటికీ హిందీ జాతీయ అధికార భాష గా గుర్తించబడింది అని తెలిపారు. హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వహించిన హిందీ విభాగం అధ్యాపకులను అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఎల్.వి. వరప్రసాదరావు మాట్లాడుతూ హిందీ భాష ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి ఇది దేశవ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా ఉపయోగ పడుతుంది తెలిపారు. హిందీ విభాగం అధ్యాపకురాలు డాక్టర్ జయంతి మాట్లాడుతూ హిందీ భాష ప్రాధాన్యత గురించి వివరించారు. పలువురు విద్యార్థులు హిందీ కవితలు చదివి వినిపించారు.అనంతరం డాక్టర్ జయంతి రాసిన ' కృష్ణ అగ్నిహెూత్రి కి కహానీ హెూ కి సామాజిక చేతన 'అనే పరిశోధక గ్రంధాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. వి జయపాల్ రెడ్డి, డాక్టర్ ఎస్ కే ఆయేషా, కెప్టెన్ డాక్టర్ పి .సతీష్ కుమార్, లైబ్రేరియన్ ఎస్ .అనిల్ కుమార్, సూపరిండెంట్ జీ. శ్రీనివాస్, అతిథి అధ్యాపకులు, విద్యార్థు లు పాల్గొన్నారు.

# సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు మహాధర్నా

**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత న్యూస్.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో ఈ రోజు మహాధర్నా ఘనంగా జరిగింది. యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు బి. రామ్ సింగ్ అధ్యక్షత వహించిన ఈ ధర్నాలో కార్మికులు విస్తృతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎబికెఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్, రాష్ట్ర బిఎంఎస్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రామ్మోహన్, యూనియన్ కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టీఎస్ పవన్ కుమార్, సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ మహేష్ ముఖ్య అతిథులుగా హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిఎంఎస్ సెక్రటరీ రామ్మోహన్ మాట్లాడుతూ రికగ్నైజ్డ్ యూనియన్ వైఫల్యం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, బిఎంఎస్ నిరంతరం పోరాడుతూ సమస్యలు పరిష్కరించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. సిహెచ్ మహేష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తరువాత కూడా కాంట్రాక్ట్ కార్మికులు కనీస వసతుల కోసం పోరాడాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని, వారికి వెంటనే





వేతనాలు, క్వార్టర్స్, వైద్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎబికెఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ మాట్లాడుతూ జూలై 23 నుండి సెప్టెంబర్ 12 వరకు మూడు దశల్లో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టామని, ఈ రోజు అన్ని బొగ్గు గనుల జీఎం కార్యాలయాల ముందు మహాధర్నాలు జరిగాయని పేర్కొన్నారు.

కార్మిక సంఘాలు ఉంచిన ప్రధాన డిమాండ్లలో బొగ్గు ఉత్పత్తిలో కనీసం 50 శాతం రెగ్యులర్ ఉద్యోగుల ద్వారానే జరగాలని, కాంట్రాక్టీకరణను నియంత్రించి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, ట్రాన్స్కో, జెన్కో బకాయిలు రూ.42,739 కోట్లు తక్షణమే చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు %న్యాజ% వేతనాలు, క్వార్టర్స్, వైద్య సౌకర్యం, బోనస్ వంటి హక్కులు కల్పించాలని, మహిళా కార్మికుల కోసం ప్రత్యేక వాష్‌రూములు, క్రెచ్‌లు ఏర్పాటు చేయాలని, సింగరేణి లాభాలను ప్రకటించి 35 శాతం లాభాల బోనస్ వెంటనే ఇవ్వాలని, కోల్ ఇండియా మాదిరిగా పేర్చ్ ఇన్కమ్ టాక్స్ రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలని డిమాండ్లు ఉన్నాయి. ధర్నా అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి, కేంద్ర బొగ్గు మంత్రివర్యులు జీ. కిషన్ రెడ్డి, కోల్ సెక్రటరీకి వినతిపత్రాలు సమర్పించగా, సింగరేణి జీఎం (పర్సనల్) మురళీధర్‌కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో లట్టి జగన్మోహన్, జి. వెంకటరెడ్డి, టి. నరేంద్రబాబు, మొగిలిపాక రవి, బి. కిషన్, సైదులు, ఉట్ల గణేష్, నాగప్రసాద్, లీలా కృష్ణ, సుందర్, ఠాగూర్, ధారావత్ నాగేశ్వరరావు, రాజ్యలక్ష్మి, శ్రవణ్, రాకేష్, సృజన్, అజయ్, కళ్యాణి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులు తడి మక్కలు తీసుకురావద్దు

**నెక్కొండ మార్కెట్ కమిటీ కీలక ప్రకటన**

**పూర్తి ఆరిన తర్వాతే కొనుగోలు**

**పంట పూర్తిగా ఆరే వరకు పూర్తి బాధ్యత రైతుదే**



**నర్సంపేట అక్షిత ప్రతినిధి** వానాకాలం సీజన్‌లో మొక్కజొన్న (మక్కలు) పంట మార్కెట్‌లోకి వస్తున్న నేపథ్యంలో, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు ముఖ్యమైన సూచనలు చేసింది. పంటను మార్కెట్‌కు తీసుకొచ్చే ముందు రైతులు తప్పనిసరిగా పూర్తిగా ఆరబెట్టాలని కమిటీ ఛైర్మన్ స్పష్టం చేశారు.

ఇటీవల జరిగిన మార్కెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు ఒక కీలక తీర్మానం చేశారు. తేమ శాతం అధికంగా ఉన్న మొక్కజొన్నను మార్కెట్‌కు తీసుకురావొద్దని, ఒకవేళ పచ్చి పంటను యార్డుకు తీసుకొచ్చినట్లయితే, అది పూర్తిగా ఆరిన తర్వాతే విక్రయించడానికి అవకాశం ఉంటుందని కమిటీ తెలిపింది.

### రైతుదే పూర్తి బాధ్యత

పంట పూర్తిగా ఆరే వరకు దాని నాణ్యత, భద్రతకు సంబంధించిన పూర్తి బాధ్యత రైతుదేనని, ఈ విషయంలో మార్కెట్ కమిటీకి ఎలాంటి సంబంధం ఉండదని అధికారులు పేర్కొన్నారు. రైతులు మార్కెట్ కమిటీ నిబంధనలకు సహకరించి, పూర్తిగా ఆరిన మొక్కజొన్నను తీసుకువస్తేనే మంచి గిట్టుబాటు ధర పొందగలుగుతారని కమిటీ కోరింది. ఈ సూచనలు పాటించడం ద్వారా రైతులకు, మార్కెట్ యార్డు నిర్వహణకు ఇబ్బందులు లేకుండా చూసుకోవచ్చని కమిటీ ఛైర్మన్ మరియు కార్యదర్శి వివరించారు.

# సమాజాన్ని చైతన్య పరచడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**డీసీసీబీ ఛైర్మన్ కొత్తకుర్మసత్తయ్య**



**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :** సమాజాన్ని చైతన్య పరచడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం అని తెలంగాణ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ వైస్ ఛైర్మన్, డీసీసీబీ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. ఈ నెల 26వ తేదిన మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరులోని శుభం గార్డెన్లో నిర్వహించతలపెట్టిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభల కరపత్రాన్ని ఆయన శుక్రవారం తుర్కయంజాల్లోఅవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు సిలివేరు యాదగిరి, కార్యదర్శి పల్లాటి జగన్, సీనియర్ జర్నలిస్టులు బోడ మణి కుమార్, వెంకటేష్, క్రాంతి, కుమార్,శ్రీను, వెంకటేష్ గౌడ్, , లింగం, ఉపేందర్, కృష్ణ, మల్లేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏచూరి ఆశయ సాధనకు కృషి

### మార్క్సిస్టు మేధావి కామ్రేడ్ ఏచూరి



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** మార్క్సిస్టు మేధావి, ఉత్తమ పార్లమెంటేరియన్, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం యావత్ ప్రజానీకానికి, కార్మిక వర్గానికి తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యలు అన్నారు. శుక్రవారం కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా పట్టణంలో పానగల్లు, పెద్ద బండ, పాతబస్తీ, కతాల గూడెం, డాక్టర్స్ కాలనీ, శివాజీ నగర్, చర్లపల్లి , మన్యం చెల్క, పద్మనగర్, శ్రీనగర్ కాలనీ తదితర ప్రాంతాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఉత్తమ పార్లమెంటేరియన్ గా కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసిన మహా నాయకుడు అని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులను ఏకం చేసి ఒక విధాన ప్రకటన చేయించ గలిగిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. బిజెపి ప్రజల మధ్య చీలికలు చేస్తున్న ఈ సందర్భంలో ఇండియా కూటమి ఏర్పాటు చేసి లౌకిక ప్రజాస్వామిక విలువలను కాపాడడం కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. అంతర్జాతీయ స్థాయిలో కమ్యూనిస్టు పార్టీ గొప్పతనాన్ని భవిష్యత్ కార్యాచరణ రూపొందించిన మహానేత కామ్రేడ్ ఏచూరి అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో నేడు కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలపై సంఘటితంగా ప్రజా ఉద్యమాలు నిర్మించడమే ఆయనకు ఘనమైన నివాళి అని కొనియాడారు పట్టణంలో పలుచోట్ల జరిగిన కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి ,అవుట రవీందర్, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, దండెంపల్లి సరోజ, గాదె నరసింహ, పాక లింగయ్య, గుండాల నరేష్, గంజి నాగరాజు, ఆకిటి లింగమ్మ, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, సర్దార్ అలీ,

కన్నెకంటి సత్యనారాయణ, సీత వెంకటయ్య పనస చంద్రయ్య రుద్రాక్ష యాదయ్య గౌరీదేవి మధు, ప్రసాద్ పందుల లక్ష్మమ్మ నోముల యాదయ్య మన్నె శంకర్ లతీఫ్ మేడి సత్తయ్య ఎస్కే జానీ గంజి రాజేష్ దండంపల్లి మారయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలం...

### కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగల నారాయణ



**కోదాడ అక్షిత ప్రతినిధి** రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం ముందు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెల్లువోలు చిట్టిబాబు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆగమ్యా గోచరంగా మారిందని సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి పార్టీ పక్షాన రైతులతో కలిసి ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ఈ ధర్నాలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెల్లువోలు చిట్టిబాబు, రామారావు, రాధాకృష్ణ, సత్యనారాయణ, నాగేంద్ర చారి, వరప్రసాద్, లక్ష్మయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం

### అమరవీరులకు జోహార్లు

### తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం 1946 జూలై 14న ప్రారంభమై చారిత్రాత్మక తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం1951 వరకు సాగింది


### బుర్రి శ్రీరాములు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి



**అక్షిత న్యూస్ మునగల** మునగాలభూమికోసం భుక్తి కోసం పేద ప్రజల ఎట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. శుక్రవారం సిపిఎం పార్టీ నేలమరి గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల ఎట్టి చాకలి విముక్తి కోసం తన జీవితాన్ని త్యాగం చేసి నిజాం పోలీస్ రజాకార్లు, నెహ్రూ సైన్య%శీ% కాల్పులకు 1949 డిసెంబర్ 30న అమరుడైన కామ్రేడ్ యంగలి పాపయ్య స్థూపం వద్ద ఎర్రజెండాను ఎగరేస్తూ వారికి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ మునగాల పరగణ ప్రాంతంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాటం చారిత్రాత్మకమైనది వారు అన్నారు ఈ పోరాటం ఈ కరుడుగట్టిన భూస్వామ్య దోపిడీ దౌష్ట్యానికి నాటి హైదరాబాదు పాలకుడైన నిజాం రాజరిక పాలనకు మూడ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగింది ఈ పోరాటంలో నాలుగువేల మంది కమ్యూనిస్టు వీరకిషోరాలు బలైయ్యారని 3వేల గ్రామాలలో గ్రామ రాజ్యాలు నిర్మించారని 10 లక్షల ఎకరాల భూమిని వ్యవసాయ కూలీలకు భూమిలేని,పేద రైతులకు పంచి పెట్టారని ఈ పోరాట ఫలితంగా వెట్టిచాకిరి విధానం రద్దు అయిందని అన్నారు.

ఇవ్వాలా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఈ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ని హిందూ ముస్లిం మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని హిందూ ముస్లిం ప్రజల మధ్య చిచ్చు పెట్టి మత రాజకీయం చేస్తున్నారని అన్నారు. ఈ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దేశ్ ముఖ్ లకు, దొరలు బడా భూస్వాముల దోపిడి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిజాం నవాబ్ రజాకార్లకు, విసునూరు రామ చంద్రారెడ్డి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, ఈ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు బి మంగమ్మ, సిపిఎం మండల కమిటీ సభ్యులు బి ఉపేందర్ ఎం గోపయ్య పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కె కోటయ్య, బి సుందరయ్య, బి రాములు, కె ఈదయ్య, రమణయ్య, వెంకటేశ్వర్లు, సికిందర్, షేక్ నబినాగమణి, రజితసత్యవ ఎనిలింగస్వామిఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టౌన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవెల్లి బాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కోదాడ అక్షిత ప్రతినిధి** టౌన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి బాల్రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పార సీతయ్య జన్మదిన వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలందిస్తూ పార్టీ అభివృద్ధికి దోహదపడుతున్నారని వారు అన్నారు అదేవిధంగా క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ శుభాకాంక్షలు తెలియజేశారు స్థానిక ఉత్తం పద్మావతి నగర్ కమిటీ సభ్యులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు బాల్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తిరుపతమ్మ సుధీర్, చిలుకూరు మండల అధ్యక్షులు కిత వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ పింద్రాసి హనుమంతరావు, పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు, నడిగూడెం మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి ,అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాలూరి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్స్ సైదా నాయక్, వీరారెడ్డి, సూర్యనారాయణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడపల్లి స్టాలిన్, సన్నీరు మురళి ,యాకూబ్ తుమాటి నాగిరెడ్డి ఎస్కే షరీఫ్ ఘన అశోక్ సత్యం గౌడ్ శేఖర్ భాగ్యరాజ్ ,వాడపల్లి గౌతం, బాలాజీ నాయక్, గోపి,సతీష్ కొంపెల్లి మంగయ్య వంగవీటి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# అనాధాశ్రమంలో బియ్యం, అరటి పండ్లు పంపిణీ



**అక్షిత న్యూస్ మునగాల** మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో ఇందిరా అనాధాశ్రమంలో ఉంటున్న వృద్ధుల కొరకు నడిగూడెం మండల కేంద్రానికి చెందిన యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యంఒక ట్రైఅరటి పండ్లను శుక్రవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా యూత్ సభ్యులు తంగేళ్ల లింగయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వృద్ధులకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మండవ అనిల్ దనాచారిశ్రీరాముల అజయ్తంగేళ్ల మహేష్ రెడ్డిపల్లి రామకృష్ణ, మేరే రంగయ్య, మేరే ధనయ్య, చేకూరి కార్తీక్, శ్రీరాముల శ్రావణ్మేకపోతుల శ్రీకాంత్, శ్రీరాముల ఈశ్వర్పారపల్లి నాగేశ్వరరావుమండవ విజయ్మల్లికంటి శ్రీహరి బీరవెల్లి తరుణ్ రెడ్డిశ్రీరాముల నవీన్జంపాల అనిల్, తంగేళ్ల కౌశిక్, బీరవెల్లి అభినవరెడ్డి, పారేపల్లి నవీన్తదితరులు పాల్గొన్నారు

## బాధ్యతలు స్వీకరించిన సీతారామారావు



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 12, అక్షిత న్యూస్: అదనపు కలెక్టర్ గా కొలనుపాక సీతారామారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అయితే ఇటీవల నల్గొండ జిల్లా స్పెషల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూనే, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు అదనపు కలెక్టర్(రెవిన్యూ) గా సూర్యాపేట కు బదిలీ పై వచ్చారు. బాధ్యతలను స్వీకరించిన అనంతరం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## డిగ్రీ కళాశాలలో ప్రవేశం కొరకు స్పాట్ అడ్మిషన్లు ఈనెల15, 16 తేదీలలో అవకాశం

**కళాశాల ప్రిన్సిపల్ రాధిక**



ఇబ్రహీంపట్నం,అక్షిత ప్రతినిధి : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం డిగ్రీ మొదటి సంవత్సరం లో చేరుటకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి, కమిషనర్ కళాశాల విద్య వారు ఈనెల 15,16 తేదీలలో స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించారు. కావున విద్యార్థులు ఇంతవరకు రిజిస్ట్రేషన్ చేసుకోని వారు, అలాగే రిజిస్ట్రేషన్ చేసుకుని సీటు పొందని వారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా కళాశాలకు వచ్చి సీట్లు ఖాళీగా ఉన్న కోర్సులలో చేరవచ్చని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాధిక ఒక ప్రకటనలో తెలియజేశారు. ఖాళీల వివరాలు ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వచ్చి తెలుసు కోగలరు. విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశమును వినియోగించుకోవాలని కోరారు.

## రైతుల కష్టాలను బయటపెట్టడమే నేరమా..?

**మాజీ ఎంపీ నామ**



ఖమ్మం/అక్షిత బ్యూరో : రైతుల కష్టాలను బయటపెట్టడమే నేరమా? యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలను బయటపెట్టినందుకు ఖమ్మం జిల్లా టీ-న్యూస్ జర్నలిస్టు సాంబశివరావుపై పెట్టిన కేసులను ఖండిస్తున్నానని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతుల యూరియా కోసం పడుతున్న సమస్యలను ప్రస్తావించినందుకు జర్నలిస్టును వేధించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. మీడియా స్వేచ్ఛను అణచివేయడం సరికాదని రైతుల సమస్యను పరిష్కారించేందుకు చర్యలు తీసుకోవాలి కానీ జర్నలిస్టు పైన కేసులు పెట్టడం అన్యాయమన్నారు. ప్రభుత్వం వెంటనే జర్నలిస్టు సాంబశివరావుపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని నామ డిమాండ్ చేశారు.

# సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కొత్త పునాది

**దశాబ్దాల పోరాటానికి ఫలితానిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి**

**బిసిలకు 42శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ చారిత్రాత్మక నిర్ణయం**

**బిసిల కలల సాధన నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**విద్యా ఉద్యోగాల కొత్త అవకాశాల దిశగా బీసీలకు 42శాతం**



నాగారం అక్షిత న్యూస్ :- తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల కలల సాధనగా నిలిచే చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటూ ప్రజా పాలన, ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం పట్ల వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ హర్షంవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలు ఎదురుచూస్తున్న ఈ హక్కు సాధనతో సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధి దిశగా కొత్త మార్గం ప్రారంభమైందని కొనియాడారు. స్వాతంత్రం వచ్చిన 75 ఏళ్లుగా తాము రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, అన్యాయానికి గురవుతున్నామని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే స్థాయిలో ఒక ఘనమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. బీసీలకు విద్యా ఉద్యోగ అవకాశాలు 42 శాతం రిజర్వేషన్ బీసీ వర్గాలకు భరోసా కల్పిస్తుందని, నిరుద్యోగ యువతకు దిక్సూచి అవుతుందని అన్నారు. ఈ నిర్ణయం కేవలం ఓ ఆర్డినెన్స్ కాదు, బీసీలకు అండగా నిలిచే భవిష్యత్తు పత్రిక. పేదరికంలో నలిగిన బీసీ కుటుంబాల పిల్లలకు ఉన్నత విద్యలో అవకాశాలు వస్తాయని ఉద్యోగాల్లో స్థానం లభిస్తుందని, సమాజంలో సమానత్వం పెరుగుతుందని, ఇది బీసీ వర్గాల గౌరవం కోసం తీసుకున్న చారిత్రాత్మక మలుపు అని అన్నారు. ఈ రిజర్వేషన్ తో మౌలిక హక్కులు భద్ర పరచబడినట్లే అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చడమే కాకుండా సమాజంలో వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పేద బీసీ కులాలు మొత్తం ఆనందం వ్యక్తం చేస్తూ మా పిల్లలకు ఉన్నత విద్యా తలుపులు తెరిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడు రుణపడి ఉంటామని భావోద్వేగంగా అన్నారు. భారతదేశంలో ఉన్న ఎనిమిది రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని, కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బిజెపి ప్రభుత్వం చేయని పని తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చేయడం బిజెపికి చెంపపెట్టు లాగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్, తీగుళ్ల లక్ష్మణ్, గొలుసుల మహేష్, కొడిదల రాజు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి



సత్తుపల్లి, అక్షిత న్యూస్ : సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు తల్లాడ సిపిఎం మండల కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు మాట్లాడుతూ దేశంలో బిజెపి ఆధ్వర్యంలో యన్డీఏ నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా 26 రాజకీయ పార్టీలతో ఇండియా కూటమి ఏర్పాటు చేయటంలో కీలకపాత్ర వహించి దేశ ప్రజలకు ప్రత్యామ్నాయ వేదికను పరిచయం చేసిన గొప్ప మేధావి అని అన్నారు. సీతారాం ఏచూరి మన మధ్య లేకపోవడం ఈరోజు పార్టీకి దేశానికి తీరని లోటు అని అన్నారు. శీతారాం ఏచూరి నమ్మిన సిద్ధాంతానికి మనకిచ్చిన విధానాలను ముందుకు తీసుకోవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు నల్లమోతు మోహన్ రావు, చల్లా నాగేశ్వరరావు ,షేక్ మస్తాన్, పారసాని రాజేశ్వరరావు, కామినేని కృష్ణయ్య ,షేక్ బాజీ ,కోడూరు నరసింహారావు ,గణేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**తప్పుడు ఆరోపణల పై అధికారులు స్పందించాలన్న ఒయాసిస్ యాజమాన్యం**



వరంగల్, అక్షిత బ్యూరో: ఓయాసిస్ పబ్లిక్ పాఠశాల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఓయాసిస్ పబ్లిక్ పాఠశాల అధ్యక్షులు జె.ఎస్.పరంజ్యోతి పై సామాజిక మాధ్యమాలలో వ్యాప్తి చేసిన తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని సెప్టెంబర్ 8వ తేదీన సీనియర్ కేజీ తరగతి గదిలో ఒక సంఘటన జరిగిందనీ. ఆటిజం సమస్యతో బాధపడుతున్న ఒక విద్యార్థి తరగతి గదిలో నుండి బయటకు వెళ్లి కింద పడిపోయాడు. ఆ సమయంలో తరగతి ఉపాధ్యాయురాలు భావోద్వేగానికి లోనై విద్యార్థిని కొట్టడం జరిగిందనీ. సంఘటన జరిగిన వెంటనే పాఠశాల యాజమాన్యం చర్య తీసుకుని ఆ ఉపాధ్యాయురాలిని తాత్కాలికంగా సస్పెండ్ చేశారని విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయురాలిని క్షమించినారనీ, ఆ విద్యార్థి సెప్టెంబర్ 10వ తేదీ మధ్యాహ్నం నుండి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరౌతున్నాడనీ దురదృష్టవశాత్తు, కొందరు దురుద్దేశపూర్వక వ్యక్తులు సామాజిక మాధ్యమాలలో స్వయంగా పాఠశాల అధ్యక్షుడు విద్యార్థిని కొట్టారని తప్పుడు ప్రచారం చేశారనీ. ఈ ఆరోపణలు అసత్యమైనవి, నిరాధారమైనవనీ పాఠశాల ప్రతిష్టను దెబ్బతీయ దానికి చేసినవనీ అంతేకాకుండా, ఏ సంబంధంలేనని ఏబి.వి.పి విద్యార్థి సంఘం సభ్యులు పాఠశాలలోకి దూసుకువచ్చి, ఫర్నిచర్ ధ్వంసం చేయడం, విద్యార్థుల, ఉపాధ్యాయుల ముప్పు కలిగించడం తాము తీవ్రంగా ఖండిస్తున్నామనీ విద్యాసంస్థపై ఇలాంటి హింసాత్మక చర్యలు అంగీకారయోగ్యం కాదన్నారు.

ఈ తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేసినవారిపై పాఠశాలపై దాడి చేసినవారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని తాము కోరుతున్నట్లు ఓయాసిస్ పబ్లిక్ పాఠశాల అధ్యక్షులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం పట్ల పూర్తి మద్దతు వ్యక్తం చేస్తున్నామనీ. ప్రజలు తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని మనవి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఏసుపాదం సోల్మన్ ప్రసన్న సంతోష్ ప్రభాకర్ వంశీ ఉదయ్ హేమంత్ ప్రవీణ్ అర్చన భార్గవి శ్రీనివాస్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులకు రెండు పెన్షన్లు

**తెలంగాణలో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు అటు పెన్షన్లు ఇటు జిపిఎఫ్ నిలిపివేత బాధాకరం**

**ఈ మనోవేదనతో రాష్ట్రవ్యాప్తంగా 15 మంది ఆత్మహత్య**

**ఇదేక్కడి పాలనా ? దేశంలో ఎక్కడా లేదు**

**తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం ఎన్ఎస్పి క్వార్టర్స్ లో తెలంగాణ ఉద్యమకారుల ముఖ్య నాయకుల సమావేశం కుక్క సత్యం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య పాల్గొని మాట్లాడుతూ తమ జీవితంలో విలువైన సమయాన్ని ఉద్యోగ రీత్యా ప్రభుత్వానికి ప్రజలకు సేవ చేసేందుకు వినియోగించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పదవీ విరమణ చేసిన ఉద్యోగులు నేడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటంతో పాటు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్న ప్రస్తుత ప్రభుత్వం ఏమాత్రం చలించడం లేదని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలుగా అభివర్ణించారు. తమ జీవిత చరమాంకంలో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా తమ వేతనల నుండి దాచుకున్న జిపిఎఫ్ సొమ్మును కానీ పెన్షన్ సొమ్మును గానీ గత మూడు సంవత్సరాలుగా తెలంగాణ పాలకులు ఇవ్వడం లేదని బత్తుల సోమయ్య మండిపడ్డారు. రకరకాల అవసరాల నిమిత్తం ఉద్యోగ ప్రస్థానంలో తీసుకున్న వివిధ రుణాలకు సంబంధించిన డబ్బులు ప్రస్తుతం ఈఎంఐ రూపంలో చెల్లింపులు జరుగుతున్నాయి. ఈ విధమైన పరిస్థితుల నేపథ్యంలో అటు జిపిఎఫ్ ఇటు పెన్షన్లు రాక పదవీ విరమణ చెందిన ఉద్యోగులు ఇంటి నిర్మాణాల కోసం తీసుకున్న బ్యాంకు రుణాలు వ్యక్తిగత లోన్లు పిల్లల చదువుల కోసం తీసుకున్న రుణాలు పిల్లల పెళ్లిళ్ల కోసం చేసిన అప్పులు చెల్లించలేక వారి ఒత్తిళ్లు భరించలేక కొంత మంది ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోతున్నారు. మరి కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని బత్తుల సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధాప్యంలో ఉన్నవారికి ఎన్నో రకాల జబ్బులు వస్తున్నాయి. వాటి నుండి విముక్తి పొందడానికి మందులకైనా ఆపరేషన్ లకైన జిపిఎఫ్ డబ్బులో నుండి చెల్లిస్తేనే కదా వారు విముక్తి పొందేది. జీవితకాలం శ్రమపడి కూడా పెట్టుకున్న సొమ్మును ఆపదకు అవసరానికి ఇవ్వరు. రావలసిన సొమ్ము నాకు నా పిల్లలకు ఉపయోగపడలేదని మనోవేదనతో చనిపోయిన తర్వాత ఎవరికి ఇస్తారు. సీఎం ఆత్మ పరిశీలన చేసుకోండని అన్నారు. ప్రపంచ చరిత్రలో తెలంగాణ అమరవీరుల ఆత్మబలి దానాలు ఉద్యమకారుల త్యాగాలు మరువలేనివి. రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తున్న ఉద్యమకా రులను అమరవీరుల కుటుంబాలను నిర్లక్ష్యం చేస్తూ కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అసలు వారి త్యాగాలను గుర్తించకపోవడాన్ని భరించలేక అమరవీరుల ఆత్మలు కూడా ఘోషిస్తున్నాయి. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలన ఉద్యమకారుల ఆశలను వమ్ము చేసింది. కాంగ్రెస్ పార్టీ అమరవీరుల కుటుంబాలను ఉద్యమకారులను ఆదుకుంటామని హామీలు గుప్పించింది. దీన్ని నమ్మిన ఉద్యమకారులు మూకుమ్మడిగా ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలాగా కృషి చేశారు. కానీ రెండేళ్లు గడుస్తున్నప్పటికీ ఉద్యమకారుల ఊసే ఎత్తకుండా వారి సామ్రాజ్యాలను విస్తృత పరుచుకుంటున్నారు. దీనిలో భాగంగానే వారి ఆర్థిక స్వలాభాల కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో మూసి సుందరి కరణ పేరుతో రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో అందాల పోటీల పేరుతో లక్షల కోట్ల రూపాయల అప్పులు తెచ్చి ప్రజాధనాన్ని ఆగం చేస్తున్నారని ఆరోపించారు. ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు పట్టించుకుని భగభగ మండుతున్న మంటలో మాడి రాష్ట్రాన్ని సాధించిన వారికి కానీ 30 – 40 సంవత్సరాలపాటు ప్రభుత్వానికి, సమాజానికి సేవలు అందించి పదవీ విరమణ చేసిన పెన్షన్దారులకు వారు దాచుకున్న సొమ్మును పెన్షన్ను ఇవ్వడానికి రాష్ట్ర బడ్జెట్లో నుండి కొంతైనా కేటాయించలేరా అని ప్రశ్నించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఇటు తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగేంతవరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటామని సోమయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు పాలకుర్తి కృష్ణ అంబాల రామారావు తునికి పాటి చారి కుక్క సత్యం జంపాని అంజయ్య, బోలికొండ పాపయ్య చాగంటి ప్రసాద్ అంగిడి బిక్షం షేక్ ఫక్రుద్దీన్ కాలింగ్ గురవయ్య భువనగిరి నరసింహారావు కుర్రి ముత్తయ్య ఉల్లోజు వెంకన్న రాయగూడెం వెంకటేశ్వర్లు నేలపట్ల వీరబాబు టి గోవిందు రామ్మూర్తి మంగీలాల్ జయమ్మ రాజేష్ నాయక్ వడ్డే బోయిన వెంకటేశ్వర్లు కొత్త వెంకటరెడ్డి ఉల్లంగి పద్మ, శ్రీలక్ష్మి బత్తుల సుమతి తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ కొల్లూరికి సన్మానం

**సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ**




**అక్షిత న్యూస్ మునగాల** నేడు మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామం లో గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ. నివాసం లో. ఆయన ఆధ్వర్యంలో కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొల్లూరి వెంకటేశ్వర్లు పని నిమిత్తం గ్రామానికి వచ్చిన సందర్భంగా తమ ఇంటికి ఆహ్వానించి.ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ వెంకటేశ్వర్లు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారని అలాగే ఇటీవల. తన ఆటోలో.ఎక్కిన ఒక వృద్ధ మహిళ బ్యాంకు లో. తన వద్ద ఉన్న కొంత నగదు ను. డిపాజిట్ చేద్దామనిఒక ప్రయివేటు బ్యాంకు వద్ద దిగి. తనతో తెచ్చిన బ్యాగ్ ను ఆటోలో మర్చిపోవడం జరిగింది.తదుపరి తన ఆటోలో ఇతర ప్రయాణికులను ఎక్కించుకునే క్రమంలోవెనుతిరిగి చూసిన. ఆటో డ్రైవర్ సదరు వృద్ధ మహిళ దిగిన బ్యాంకు వద్ద కు వెళ్లి ఆమెను గుర్తించి ఆ బ్యాగ్ ను తిరిగి ఆమె కు ఇవ్వడం జరిగింది అని అందులో ఒక లక్ష రూపాయల నగదు రెండున్నర తులాల బంగారం ఆ మహిళ కు అప్పచెప్పి తన నీతి నిజాయితీ నిబద్ధత ను చాటుకున్నారు అని. నేడు. ప్రతి ఒక్కరూ స్వార్థంతో. ఇతరులను. మోసగించి . అక్రమంగా అన్యాయం గా ఆస్తులు సంపాదించు కుంటున్న నేపథ్యంలో. మానవతా విలువలకు తిలోదకాలు ఇస్తూ. సొంత వారిని. నమ్మిన వారిని నట్టేట ముంచే ప్రస్తుత సమాజంలోఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న. సామాన్య కుటుంబానికి చెందిన వ్యక్తి అయినాఇతరుల సొమ్ము కు ఆశపడకుండా.తన కష్టంతో సంపాదించి నసొమ్ము తో నే బతకాలన్న వెంకటేశ్వర్లు లాంటి వారి ని.ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి అనిఇలాంటి వారిని చూసైనా మిగిలిన వారు మారాలని.ఇలాంటి వారిని గుర్తించి.వారికితగిన తోడ్పాటు అందించాలని అన్నారు ఇంకా

ఈ కార్యక్రమంలోబారి లక్ష్మయ్య .చెర్వుపల్లి లింగయ్య. వీరబోయిన వీరస్వామి .వేముల రామయ్య . బొమ్మ యలమంచయ్య. . బుద్ది సాయి.. అల్లి వెంకటేష్. తోట గిరి. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఏచురి ఆశయాలు సాదించాలి

**యాకుబ్ కామ్రేడ్**



**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి** సీతారాం ఏచురి గారి ఆశయాలు సాదించాలి అని సిపిఎం మండల కార్యదర్శి యస్ కె యాకుబ్ పిలుపునిచ్చారు శుక్రవారం మండల పరిధిలోని అబ్బీరెడ్డి గూడెం గ్రామం లో సీతారాం ఏచురి గారి ప్రధమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు ఈసందర్బంగా ఆయన మాట్లడుతూ లౌకిక విలువల కోసం పోరాడిన ఏకైనా వ్యక్తి అని భారత మౌలిక విలువలైన ప్రజాస్వామ్యం లౌకిక వాదం ఫెడరేలిజం సామజిక న్యాయం సమానత్వం సోషలిజం వంటి వాటి వెన్ను విరుస్తున్న బీజేపీ ఆర్ స్ స్ లను అప్పట్లోనే వాటిపై తీవ్ర మైన దాడి చేస్తున్న తరుణంలో ఎదురించి ప్రజా సమస్య లపై పోరడే శక్తులను ఏక పరిచి మతోన్మాద శక్తులను పారాదోలిన మహొన్నత మైన వ్యక్తి ఏచురి గారు అని నేడు కేంద్రం లో ఉన్న బీజేపీ నిత్యావసర వస్తువుల రేట్లు పెరుగుతూ సామాన్య ప్రజలు బతక లేకపోతుంటే కులం మతం ప్రాంతం పేరుతో దేశాన్ని విచ్చిన్నం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాయి అని అన్నారు కాబట్టి రాబోయే రోజుల్లో బీజేపీ ని దేశం నుండి పారాదోలి స్వేచ్ఛ సమానతల తో ప్రజలు జీవించాలి అంటే కేవలం కమ్యూనిస్ట్ లతో నే సాధ్యం అని అన్నారు అనంతరం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో చిలక కాషాయ్య పెంటయ్య వేరస్వామి రాంబాబు కనకయ్య సైదమ్మ పోలేపల్లి లచ్చయ్య కొమ్ము జడ లింగయ్య పుల్లమ్మ నాగమణి లక్సమకమ్మ

# గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు కావాలని రైతుల ధర్నా



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** పెనుబల్లి మండలం కొత్త కారాయి గూడెం, పాత కారాయి గూడెం గ్రామాల వద్ద గల గ్రీన్ ఫీల్డ్ హైవేవద్ద ఆయకట్టు రైతులకు రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు కావాలి అని గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద రైతులు ధర్నా చేస్తున్న సందర్భంగా హైవే కు ఇరువైపులా రైతుల కోసం సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు రైతుల తరుపున మద్దతు తెలిపారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత డాక్టర్ మట్టా దయానంద్. అంతేకాకుండా ఆయకట్టు రైతు దారులకు ఇరుకైన చిన్న బ్రిడ్జ్ లు కట్టడం వలన వ్యవసాయ పనులకు ట్రాక్టర్ లు మరియు వరికోతల సమయంలో కోత మిషన్ లు వెళ్ళటం లేదని అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని రైతులు కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ మట్టా దయానంద్ కు తెలియజేసారు.రైతుల నుండి పలు సమస్యలు తెలుసుకున్న డాక్టర్ మట్టా దయానంద్ అందుబాటులో వున్న గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు ఆర్.ఇ అమరేందర్,టి.యల్ జేపీ లతో రైతులు సమస్యల గురించి మాట్లాడటం జరిగింది. రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు కావాల్సిందేనని రైతులు తెలియజేయగా ఈ సమస్యను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఆధ్వర్యంలో ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు తెలియజేసి రైతు సోదరులకు న్యాయం జరిగేలా కృషి చేస్తాము అని తెలియజేసారు డాక్టర్ మట్టా దయానంద్.ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం రైతు సోదరులు, గ్రీన్ ఫీల్డ్ హైవేకు భూములు అందించిన రైతులు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు..

## ముత్తంగి బుడగ జంగాల సంఘం అధ్యక్షునిగా సదుల విఠల్ నియామకం..



**తెల్లాపూర్ అక్షిత ప్రతినిధి..** తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్తంగి గ్రామం నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర బుడగ జంగాల సంఘం అధ్యక్షులు చింతల రాజలింగం రాష్ట్ర నాయకులు కప్పరి రమేష్, నూనె నరసింహ, స్థానిక నాయకులు సదుల ఎమ్మానియెల్, తూర్పటి పెంటయ్య, సిరివటి దస్తయ్య, పాస్తాం శ్రీ రామ్, సదుల శివ శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది ఈ సమావేశంలో ముత్తంగి బుడగ జంగా ల సంఘం గ్రామఅధ్యక్షుడిగా సదుల విఠల్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సదుల విఠల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నన్ను ఎన్నుకున్నందుకు అందరికీ అందుబాటులో ఉండి సంఘానికి అన్ని వేళలో సేవ చేయడానికి ఉంటానని చెప్పడం జరిగింది. అవకాశం కల్పించిన అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతాంగానికి అవసరమైన యూరియా ఇవ్వాలి

**: శీలం సత్యనారాయణరెడ్డి**






**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** వరి పంట పొట్ట దశ పూర్తి కావస్తున్న తరుణంలో వెంటనే యూరియా అందించి రైతులను ఆదుకోవాలని ఖమ్మంజిల్లా పెనుబల్లి మండల రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారంహొపెనుబల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రైతుసంఘం జిల్లా కమిటి సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయ రంగానికి రైతులు సాగు చేస్తున్న వరి పంటకు యూరియాతో నే దిగుబడి సాధ్యమన్నారు.తగినంత యూరియా సరఫరా చేయకపోతే పంట దిగుబడి తగ్గి రైతులుతీవ్రంగా నష్టపోతారన్నారు.అనంతరం పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ ఏజెన్సీలోని రైతులందరికీ పాస్ పుస్తకాలతో నిమిత్తం లేకుండా యూరియాని పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ నారాయణమూర్తికి పలు రైతాంగ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఖమ్మంజిల్లా రైతు సంఘం నాయకులు రావుల రాజబాబు, వ్యవసాయ కార్మికసంఘం నాయకులు గాయం తిరుపతిరావు,తడికమళ్ళ చిరంజీవి,రైతుసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చిట్టిమోదుల కృష్ణయ్య, నల్లమల అరుణ్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతు తిప్పలు

**బారులు తీరిన చెప్పులు..!**


**యూరియా కోసం**

**తప్పని వెతలు**

**ఆందోళనలో రైతులు**

**వలిగొండ పీఏసీఎస్**

**వద్ద మహిళల లైన్**




**వలిగొండ/ అక్షిత న్యూస్:** ఖరీఫ్ పంటలకు కావలసిన యూరియా కోసం రైతులు తిప్పలు పడాల్సి వస్తుంది. సీజన్ ప్రారంభమై రోజులు గడుస్తున్నప్పటికీ యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. సహకార సంఘాల ద్వారా యూరియా పంపిణీ జరుగుతున్నప్పటికీ డిమాండ్ మేరకు సప్లై లేకపోవడంతో రైతులు సొసైటీల వద్ద పడిగాపులు పడుతున్నారు. శుక్రవారం వలిగొండ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేస్తుండడంతో అక్కడికి పెద్ద ఎత్తున రైతులు చేరుకొని యూరియా కోసం క్యూ లైన్ కట్టారు. ఉదయం నుంచి ప్రారంభమైన ఈ క్యూ లైన్ మధ్యాహ్నం రెండు గంటలకు సైతం కొనసాగడంతో రైతులు లైన్లో నిల్చోలేక పరస్పర అంగీకారంతో చెప్పులను క్యూ లైన్లో పెట్టడం గమనార్హం. వ్యవసాయ పనులు చేసుకోవాల్సిన తాము క్యూ లైన్లలో నిలబడాల్సి రావటం ఎంటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతును రాజును చేస్తామని చెబుతున్న ప్రభుత్వం ఇలా క్యూ లైన్ లో నిలబెట్టి యూరియా కోసం బికార్లను చేస్తారా.. అంటూ ప్రశ్నిస్తున్నారు.రైతులు సొసైటీల వద్దనే ఎందుకు పడి కాపులు పడాల్సి వస్తుంది. ప్రైవేట్ డీలర్ల వద్ద కొనుగోలు చేయడానికి ఉన్న అభ్యంతరాలు ఏందనే చర్చలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ ఫర్టిలైజర్స్ యజమానులు యూరియా కొరత ఉందని పుకార్లను సృష్టిస్తూ అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారులు స్పందించి ఇలాంటి పుకార్లను అరికట్టి రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే యూరియా అందేలా చర్యలు చేపట్టాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.





## రాజీవ్ స్వగృహ పొందిన సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్‌ని కలిసిన ఉద్యోగ సంఘాల నాయకులు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** రాజీవ్ స్వగృహ కి సంబంధించి ఉద్యోగుల హౌస్ బిల్డింగ్ సొసైటీ బిడ్ లో గెలిచిన సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ని ఉద్యోగ సంఘాల నాయకులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ దక్కించుకోవడానికి ఉద్యోగ సంఘాలు చేసిన ప్రయత్నాన్ని అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక ఒరవడి కలిగిన ఖమ్మం జిల్లా ఉద్యోగులు ఐక్యతతో ముందుకు సాగుతూ టెండర్ ను దక్కించుకొని విజయాన్ని అందుకున్న మీరు ఈ ప్రాజెక్టును విజయవంతం చేసి తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శవంతంగా నిలవాలని కోరారు. ఫ్లాట్స్ అందరూ వినియోగించే విధంగా వారికి దాని యొక్క ప్రాధాన్యతను వివరించినందుకు ముఖ్యంగా ఫ్లాట్స్ కి సంబంధించిన విధి విధానాలు తెలియజేసినందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టీఎన్జీఓస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు కార్యదర్శి కొనిదెన శ్రీనివాసరావు టిజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి విజయ్ రాంబాబు టిఎన్జీఓస్ రాష్ట్ర కార్యదర్శి జైపాల్ వెంకన్న దుర్గా ప్రసాద్ హరికృష్ణ కోణార్ ప్రభాకరా చారి రుక్మారావు రమేష్ దిలీప్ సాయి ఆస్లామ్ శంకర్ మంగ పాల్గొన్నారు.

## బుద్ధారం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన వనపర్తి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు




**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండలం బుద్ధారంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సి. విశ్వం బాబు, ద్యారపోగు వెంకటేష్, జి. వెంకటేష్, బీరప్ప, చిన్నమ్మ, తామస్ తదితరులు సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్‌తో కలిసి విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, మెనూలో ఉన్నట్లుగా ఆహారం అందుతున్నదా లేదా తెలుసుకున్నారు. వసతి గృహం, కిచెన్ రూమ్, డైనింగ్ హాల్‌ను కూడా కమిటీ సభ్యులు పరిశీలించారు.

ఇటీవల ఎలుకలు కరిచినట్లు ప్రచారం జరిగిన విషయంపై వారు స్పందిస్తూ, “ఎలుకలు ఉన్నప్పటికీ ఎవరినీ కరవలేదు. అయితే జాగ్రత్త చర్యగా గోపాల్పేట్ పిహెచ్‌సీలో వైద్యం చేయించుకున్నాము” అని స్పష్టంచేశారు. విద్యార్థులు కోతుల బెడద ఉందని కమిటీ సభ్యులకు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, “సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విద్యార్థుల చదువు కోసం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. చదువుతో పాటు భోజనం విషయంలో పొరపాట్లు జరగకుండా ఎప్పటికప్పుడు అధికారులు ఆదేశిస్తున్నారు” అన్నారు.అకాల వర్షాల కారణంగా పరిశుభ్రతపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజిలెన్స్ కమిటీ సభ్యులు సూచించారు.